# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 287 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.04.02.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య తల్లి కి ఘన నివాళ్లు.

## దామళ్ల వెంకమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే లు , ప్రముఖ నాయకులు ఘన్నంగా నివాళ్లు. ఎమ్మెల్యే లు ,వివేక్ వెంకట్ స్వామి ,కేఆర్ నాగరాజు,, మాలమహానాడు, ప్రజా కుల సంఘాల,పార్టీ నాయకులు హాజరై నివాళ్లు,









**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పెరుపల్లి . ఖమ్మం. మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ దామల్ల సర్వయ్య ,మాతృమూర్తి అయినా దామల్ల వెంకమ్మ దశదిన కర్మల్లో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకట్ స్వామి మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మరియు రాష్ట్ర మాల మానాడు నాయకులు జాతీయ మాలమహానాడు నాయకులు హాజరై వెంకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారిని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు .ఎమ్మెల్యే లు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ,కేఆర్ నాగరాజు .కుటుంబ సభ్యులు సర్వయ్య, వెంకన్న, రామారావు, సత్యం,లకు ధైర్యం కల్పించి న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య దింగాంభర్ కంబ్లీ, బూర్గుల వెంకటేశ్వర్లు రమేషు మహర్షి లక్ష్మీనారాయణ శంకరయ్య వివిధ కొప్పుల రమేష్, దేవయ్య , రాఘవేంద్ర, జర్నలిస్ట్ ఖదీర్, రమేష్, ముత్యం, వేణు, వెంకన్న,మధు, మాడుగుల శ్రీను, దయనాథ్,రాజశేఖర్,బాబూరావు, కిషన్, రాంచందర్,తాళ్లపల్లి రవి, హాసన్, వెంకటేశ్వర్లు, రవి, జాకబ్, జయపాల్ ,డాక్టర్ శేషగిరి డాక్టర్ కృష్ణరావు, కనకయ్య, బలరాజ్, ముర్లికృష్ణ ,కిరణ్ ,సుధాకర్, వరద నర్సినహరావు, సైకాలజిస్ట్ శ్రీనువాస్,రావూరి శ్రీను,చంద్రం, జిల్లాల నుండి విచ్చేసిన మాల మహానాడు కన్వీనర్లు ,మరియు జిల్లా కన్వీనర్లు ,మండల కన్వీనర్లు ,మరియు వివిధ కుల సంఘాల నాయకులు మరియు బహుజన్ సమాజ్ పార్టీ ,ప్రజా సంఘాల నాయకులు ప్రముఖ డాక్టర్స్ ,పార్టీల నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొని వెంకమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు తదితర రాష్ట్ర , జిల్లా ,మండల నాయకులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ని ఏపీ ముఖ్యమంత్రిచంద్రబాబు కలిశారు.



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా సీఎం వెంట ఉన్నారు.

# హిందూపురం మున్సిపల్ చైర్మన్ పదవి టిడిపి కైవసం



**అమరావతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

హిందూపురం మున్సిపల్ చైర్మన్ పదవిని టీడీపీ కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్ టీడీపీ అభ్యర్థిగా రమేష్ ఎన్నికయ్యారు. టీడీపీ అభ్యర్థికి 23 మంది కౌన్సిలర్లు మద్దతు ప్రకటించారు. చేతులెత్తి చటైర్మన్ ను ఎన్నుకు న్నారు. హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఉత్కంఠ రేపింది. సాధారణ ఎన్నికల తర్వాత హిందూపురంలో రాజకీయ సమీకరణలు మారాయి. వైసీపీకి చెందిన 13 మంది వైసీపీ కౌన్సిలర్లు టీడీపీ లో చేరారు. చైర్ పర్సన్ ఇంద్రజ రాజీనామాతో ఎన్నిక అనివార్యం అయ్యింది. ఎన్నికలకు ముందు మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ టీడీపీకి మద్దతు ప్రకటించింది. మొత్తం 38 కౌన్సిలర్లలో 23 మంది కౌన్సిలర్లు చైర్మన్ ను ఎన్నుకున్నారు.

# కేసీఆర్కు లీగల్ నోటీసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

టీజీ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు బిగ్ షాక్ తగిలింది. అసెంబ్లీకి గైర్హాజరు అవుతున్న కేసీఆర్కు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ లీగల్ నోటీసులు పంపింది. అపోజిషన్ లీడర్గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని ఆయనకు ఎమ్మెల్యేగాకొనసాగేఅర్హత లేదనినోటీసులో పేర్కొన్నారు.అసెంబ్లీకి హాజరు కాని కేసీఆర్పై అనర్హత వేటువేయాలని ఫార్మర్స్అసోసియేషన్ ప్రధానకార్యదర్శి విజయ్ పాల్ కోరారు.

# మహా కుంభమేళా పై జయాబచ్చన్ సంచలన ఆరోపణలు.....



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

మహాకుంభమేళాపై ఎంపీ జయాబచ్చన్ సంచలన ఆరోపణలు చేశారు. తొక్కిసలాటలో మరణించిన వారి మృతదేహాలను నదిలోకి విసిరేసినందున నీరు కలుషితమైందని ఆరోపించారు. కుంభమేళాలో స్నానానికి వచ్చిన వీఐపీ లకు ప్రత్యేక వసతులు కల్పించడం వల్ల బడుగు, బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు. మహాకుంభమేళాకు వచ్చిన సామాన్య ప్రజలకు యూపీ సర్కార్ ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. ప్రత్యేక వసతులు కల్పించలేదు.

# పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, డాక్టర్ సంజయ్ కుమార్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. బీఆర్ఎస్ పార్టీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత రెండో పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. పార్టీ ఫిరాయించిన ఏడుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని వేసిన మొదటి పిటిషన్‌తో పాటు రెండో పిటిషన్‌ను విచారిస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిబ్రవరి 10న మొదటి పిటిషన్ విచారణతో పాటు రెండో పిటిషన్‌పై విచారణ చేస్తామని తాజా పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

# ఈ నెల 4న తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం!



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. 11 గంటలకు కుల గణన సర్వేను సభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే దీని కంటే ముందే బీసీ కులగణనపై ఓ నిర్ణయానికి రావాలని ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగానే కులగణన చేపట్టింది. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కులగణనపై చర్చించనుంది. దీని కోసం ఈ నెల 4వ తేదీన అసెంబ్లీ సమావేశం నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి ప్లానింగ్ కమిషన్ అధికారులు కులగణన నివేదిక అందజేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచడం కోసం కీలక నిర్ణయం తీసుకుని, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానించి, ఆ తర్వాత కేంద్రానికి పంపే అవకాశాలు ఉన్నాయి. కులగణన సర్వేలో బీసీలు 55.85 శాతం ఉన్నట్లు సబ్‌కమిటీ నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేయనుంది. దీని కోసం న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఆచితూచి వ్యవహరింవస్తుంది.

# దర్గాను కూల్చేందుకు వెళ్లిన అఘోరీ.. అడ్డుకున్న పోలీసులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలోని దర్గాను కూల్చివేస్తానన్న అఘోరీ తన శపథం నెరవేర్చుకోవడంలో విఫలమైంది. ఆలయం వైపు బయలుదేరిన అఘోరీని తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో పోలీసులు ఆపివేశారు. దాంతో దర్గాను కూల్చేవేయాలన్న ఆమె ప్రయత్నం విఫలమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న ఆలయంలోగల దర్గాను కూల్చివేస్తానని ఇటీవల అఘోరీ హెచ్చరించారు. ఫిబ్రవరి 3న రాజన్న సన్నిధికి వస్తానని, దర్గాను కూల్చివేస్తానని అఘోరీ ముందే చెప్పారు. దాంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వేములవాడ పట్టణానికి నలువైపులా మోహరించారు. జిల్లెల్ల గ్రామం వద్ద ఆమెను అడ్డుకున్నారు.

# రథ సప్తమి సందర్భంగా పసుపులేటి వారి ఇంట్లో గోబ్బేమ్మ లతో అన్న ప్రాసదం



**నివాస్ న్యూస్ ఉమ్మడి కడప జిల్లా మైదుకూరు**

మైదుకూరు నియోజకవర్గంలో నివసిస్తున్న పసుపులేటి లక్షిదేవి  నివాసంలో సోమవారం  నాడు రథ సప్తమి సందర్భంగా  శ్రీ సూర్య నారాయణ స్వామి కీ టెంకాయలు కొట్టి పూజలు చేసి అన్న ప్రసాదలు చేశారు లక్ష్మీదేవి మాట్లాడుతూ శరణుయ్య ఛాయ సమేత సూర్య దేవుడు హిందువులు మాఘ శుద్ద సప్తమి రోజున రథ సప్తమి పండుగను జరుపుకుంటారు ఇతర మాసములలోని సప్తమి తిధులకన్నా మాఘమసమందలి సప్తమి బాగా విశిష్టమైనది అని పసుపులేటి లక్ష్మీదేవి తెలియజేశారు

# కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుల ధర్నా



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై వివక్ష చూపుతూ, రాష్ట్రనికి నిధుల కేటాయింపులో  జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో  ధర్నా  కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి  వ్యవసాయ శాఖ చైర్మన్ రాంపూర్ సదాశివారెడ్డి , గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్ కుమార్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి  మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి  నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ యు నారాయణపేట జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మాజీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి అని అదనపు కలెక్టర్





**నివాస్ న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలు స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (61 )  ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.  ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల  జిల్లా అధికారులు  పాల్గొన్నారు.

# ఏపీ. రాష్ట్రంలో మరో జల విమాన విహారం!

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

ఏపీ రాష్ట్రంలో పర్యాటకులకు కొత్త అనుభూతి కల్పించేలా జలవిమాన (సీప్లేన్) విహారాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలో అనుకూల ప్రదేశాలపై విమానయానసంస్థలు అధ్యయనం చేస్తున్నాయి. ఇటీవల విశాఖ, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో స్పైస్ జెట్ సంస్థ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో  పరిశీలించారు.  ఇప్పటికే విజయవాడ ప్రకాశంబ్యారేజి నుంచి శ్రీశైలంవరకు సీ ప్లేన్ విహారం పరిశీలన విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే..



# స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మద్వార్ గ్రామ కొండపై వెలసిన గట్టు తిమ్మప్ప జాతర ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు అనంతరం నిర్వహించిన పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులను శేషవస్త్రాలతో సన్మానించారు ఆశీర్వదించారు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో తదితరులు పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా ఆసుపత్రి ఆవరణలో సోమవారం ప్రజలకు క్యాన్సర్ వ్యాధిపై జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతోందని క్యాన్సర్కు కారణమైన వాటికి దూరంగా ఉండాలని అన్నారు క్యాన్సర్ లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స ప్రారంభించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డాక్టర్లు పాల్గొన్నారు

# వసంత పంచమి.. భక్తజన సంద్రంగా మహాకుంభమేళ


**20 రోజుల్లో 33 కోట్ల మంది పుణ్య స్నానానికి తరలివచ్చారు**



**ప్రయాగ్ రాజ్/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్జ్ మహాకుంభ మేళలో భక్తజనసంద్రంగా మారింది. నేడు వసంత పంచమి సందర్భంగా చివరి అమృత్ స్నానాన్ని ఆచరించేందుకు నాగా సాధవులు, స్వామీజీలు, అఖాడాలు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే చలినిసైతం లెక్కచేయకుండా పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 17 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని సమాచారం. కాగా, వసంత పంచమిని పురస్కరించుకుని 4 నుంచి 6 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా. ప్రయాగ్జ్ మహా కుంభమేళాకు భారీగా భక్తుల పోటెత్తారు. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 1 వరకు సుమారు 33కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం అంచనా వేసింది. వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం నాడు 4 నుంచి 6కోట్ల మంది రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో  మరోసారి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

# హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు మరియు వీణవంక మండలం కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు చల్లూరు మహమ్మద్ సోహెల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మొహమ్మద్ నసీరుద్దీన్,,,,





ఫిబ్రవరి 3 నివాస్ న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జిల్లా హుజురాబాద్  నియోజకవర్గం వీణవంక  మండలంలోని మొన్న జరిగిన కాంగ్రెస్ మైనార్టీ యూత్ మొహమ్మద్ సోహెల్ ఎన్నుకోవడం జరిగింది సోహెల్ అతి చిన్న వయసులోనే కాంగ్రెస్ లో చురుకుదలతో పనిచేస్తూ తనకంటూ కాంగ్రెస్ లో ఒక స్థానం ఉండాలని పట్టుదలతో కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడిగా వీణవంక  మండలంలోని  ఘన విజయం సాధించాడు వీ ణ వంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన సోహెల్ అతి చిన్న వయసులోనే అంచలంచలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ జెండాను తన పట్టుదలతో పెట్టుకొని తన గ్రామంలో ఉన్న పేద కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఎవరికైనా తన చల్లూరు గ్రామంలో ఆపదలో ఉన్నవారికి నేనున్నానని పదానికి మారుపేరు మహమ్మద్ సోహెల్ పేరును అక్కడ ప్రజలు అంటుంటారు ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడం అనే ప్రాధాన్యత సోహెల్ ది ఇటువంటి కాంగ్రెస్ మైనార్టీ యువ నాయకుడు మండలానికి ఒకరు ఉండాలని చల్లూరు ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని ప్రజలు అంటున్నారు హాట్సాఫ్ సోహెల్ కాంగ్రెస్ యూత్ మైనార్టీ నాయకుడు, ఇట్టి కార్యక్రమంలోని కాంగ్రెస్ నాయకులు చల్లూరు ఎజాస్, ఎస్ కార్తీక్, ఏ మధుసూదన్, సాయి హుస్సేన్ తదితరులు నాయకుడు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య పాఠశాల ఒడ్డుగూడెం బ్రాంచ్ నందు అక్షరాభ్యాస కార్యక్రమం





**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ**

శ్రీ చైతన్య పాఠశాల ఒడ్డుగూడెం బ్రాంచ్ నందు వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మిర్యాల రాణి మాట్లాడుతూ విద్యా,వివేకం,విజ్ఞానం వల్లనే ఏ రంగంలోనైనా రాణించడం జరుగుతుందని ఈ మూడు మనిషికి తేజస్సును తీసుకువస్తాయని విద్యార్థిని విద్యార్థులకు ఇవి సహజ అలంకారాలుగా మారాలంటే అందుకు సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని ఆ అనుగ్రహం దక్కాలంటే ఆమెను భక్తి శ్రద్ధలతో పూజించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏజియం జయప్రకాష్ మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి. చదువు అంటే సింపుల్ గా జ్ఞానం అన్న మాట. సరస్వతి మాత అనుగ్రహం అందరి పైన ఉండాలని ఉన్న జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ షమ్స్ ఇరామ్,పిపిటి ఇంచార్జ్ జల్లారపు నదియా మరియు అధ్యాపక బృందం  పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

- హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం







**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కూసుమంచి : అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలనుసవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో  మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

# లక్ష డప్పులు - వేయి గొంతులుకు భారీగా తరలండి

అశ్వారావుపేట : ఎస్సీ వర్గీకరణ త్వరితగతిన అమలు చేయడానికి ఎంఆర్పీఎస్ ఆద్వర్యం లో మంద క్రిష్ణ నేతృత్వంలో ఈ నెల 7 న తలపెట్టిన లక్ష డప్పులు - గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మాదిగలు భారీ ఎత్తున తరలిరావాలని ఎంఆర్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లో మూడు రోడ్ల కూడలి లోని భారత రత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సోమవారం లక్షల డప్పులు  వేల గొంతులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు,యువకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలలో మొదలైన ఎన్నికల సందడి..

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ!




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3

వరంగల్, ఖమ్మం, నల్గొండ,ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలుకానుంది, తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల సందడి వాతావరణం మొదలైంది. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు, ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. ఈ క్రమంలోనే ఇవాళ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇందులో భాగంగా నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుంది. నామినేషన్ల స్వీకారానికి ఈ నెల 10 తుది గడువుగా నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తారు. అనంతరం ఈ నెల 11వ తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. 13వ తేదీని నామినేషన్ల ఉపసంహరణ కు అవకాశం ఉంటుంది. ఇదే నెల 27నపోలింగ్ నిర్వహించి, మార్చి 3న ఓట్ల లెక్కింపు నిర్వహించ నున్నారు.

# నేటి నుంచి గ్రాడ్యుయేట్(1), టీచర్ ఎమ్మెల్సీ(2) స్థానాలకు నామినేషన్ల స్వీకారం



హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3

నామినేషన్ల స్వీకారానికి ఈ నెల 10 చివరి తేదీలి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్న అధికారుల ఈ నెల 11వ తేదీన నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణకు గడువ రేపు ప్రత్యేక అసెంబ్లీ సందర్భంగా నామినేషన్ దాఖలు చేయనున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు

# నేడు బిజెపి జిల్లా అధ్యక్షులు ఖరార్



హైదరాబాద్ నిబాస్ న్యూస్ ఫిబ్రవరి 3

బీజేపీ జిల్లా అధ్యక్షుల పేర్లను ఇవాళ ప్రకటించే అవకాశం ఉంది. బీజేపీ శ్రేణులు దీనిపై ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. నిన్న 25 జిల్లాల ఆశావహుల నుంచి నామినేషన్లను స్వీకరించారు. చాలా ఉత్కంఠల మధ్య ఇవాళ హైదరాబాద్, సికింద్రాబాద్ జిల్లలకు నామినేషన్లను స్వీకరిం చారు. మొత్తం 27 జిల్లాలకు అధ్యక్షులకు ప్రకటించే అవకాశం ఉంది.

ప్రకటించే అధ్యక్షులు వీళ్లేనా?

1. హైదరాబాద్ జిల్లా – లంకల దీపక్ రెడ్డి
2. భువనగిరి – అశోక్ గౌడ్
3. జనగామ – సౌడా రమేశ్
4. నల్గొండ – వార్షిత్ రెడ్డి
5. మేడ్చల్ – బీ శ్రీనివాస్
6. సిద్దపేట – గాగండి మోహన్ రెడ్డి
7. గోల్కొండ – ఉమామహేందర్
8. హన్మకొండ – సతీష్ రెడ్డి
9. భాగ్యనగర్ – శేఖర్ చంద్ర
10. సికింద్రాబాద్ – భారత్ గౌడ్
11. నిజామాబాద్ – దినేష్..
12. జగిత్యాల – యాదగిరి
13. వరంగల్ – గంట రవి..
14. మహబూబ్ నగర్ – శ్రీనివాస్
15. వనపర్తి – నారాయణ
16. భూపాలపల్లి –నిషిదర్ రెడ్డి..
17. ఖమ్మం – రవి కుమార్..
18. మహబూబ్ బాద్ – వెంకటేషర్లు..
19. ములుగు – బలరాం
20. మెదక్ – మహేశ్ గౌడ్
21. కామారెడ్డి – రాజు
22. సంగారెడ్డి –గోదావరి అంజిరెడ్డి
23. పెద్దపల్లి – సోమరము లావణ్య
24. అసిఫాబాద్ – శ్రీశైలం
25. మంచిర్యాల – వెంకటేశ్వర్లు గౌడ్

ల26)కరీంనగర్ జిల్లా– ఈటల రాజేందర్

# పోర్ట్ హాస్పిటల్ ప్రవేటీకరణ ఉద్యమానికి జాతీయ నాయకులు మద్దతు

## 125 వ రోజుకి చేరుకున్న నిరాహార దీక్షలు



విశాఖపట్నం,నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3

పోర్ట్ హాస్పిటల్ ను ప్రవేటికరణ ను నిరసిస్తూ పోర్ట్ పలు కార్మిక సంఘాలు పోర్ట్ హాస్పిటల్ వద్ద చేస్తున్న నిరాహార దీక్ష 125 వ రోజులు చేరకుంది. ఈ నిరాహార దీక్ష లో జాతీయ స్థాయి నుంచి కార్మిక సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వారి మద్దతు తెలిపారు. భారత దేశంలో గల 11ప్రధాన వాడ రేవుల నుంచి వచ్చిన కార్మిక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు , జాతీయ ఫెడరేషన్ లీడర్స్ మాట్లాడుతు ఎట్టి పరిస్థితి లోనూ పోర్ట్ హాస్పిటల్ ను ప్రవీటీజేషన్ చేయరాదని అన్నారు. పోర్ట్ నిధులతో అభివృద్ధి చేయాలని, ఇప్పటి వరకు ప్రవేటి జేషన్ చేసిన ఒక్క సెక్టర్ అభివృద్ధి చెంద కుండా జాతీయ స్థాయి లో ప్రవేటి జేషన్ కు వ్యతిరేకంగా పూర్తి మద్దతు తెలియ జేస్తున్నామన్నారు. ఈ నిరాహార దీక్ష లో ఎ ఐ టి యు సి నాయకులు మసేన్, ఐ ఎన్ టి యు సి నాయకులు గొర్లె చందు, హెచ్ ఎం ఎస్ నాయకులు వీర్రాజు, సీఐటియు నాయకులు సత్యనారాయణ, సి ఎఫ్ టి యు నాయకులు కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం




గాజువాక , నివాస్ న్యూస్, ఫిబ్రవరి 3

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్వాసితుల సంఘం నాయకులు పులి వెంకటరమణారెడ్డి పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సెల్ లో విలియను చేయాలని సొంత గొనులు కేటాయించాలని స్టీల్ ప్లాంట్ పూర్తి త్యాగాలు చేసిన ఉక్కు నిర్వాసితులకు పూర్తి శాశ్వత ఉపాధి కల్పించాలని కార్మికులకు కాంట్రాక్టర్ కార్మికులకు పూర్తి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రానున్న రాజుల్లో ఉద్యమాన్ని పోరాట కమిటీ చేపట్టే కార్యక్రమాలకు ఉక్కు నిర్వాసితులు పూర్తిగా సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు చిట్యాల సన్యాసిరావు మంత్రి గోపి శ్రీనివాస్ పార్టీ నాయకులు మలగలపల్లి పెంటయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యలో నూతన సంస్కరణలు

## విద్యార్థులకు నీట్, జేఈఈ మెయిన్స్ లో శిక్షణ?



అమరావతి నివాస్ న్యూస్ ఫిబ్రవరి 03

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులకు జేఈఈలో రాణించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా తొలుత గుంటూరు, అనంతపురం జిల్లాల్లోని 29 ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ఎంపిక చేశారు. వీటిల్లో చదువుతున్న మొత్తం 1800 మంది విద్యార్థులకు చెన్నైలోని ఐఐటీ ప్రొఫెస ర్లతో ఆన్‌లైన్ క్లాసులు చెప్పిస్తున్నారు. ఈ మేరకు గత ఏడాది డిసెంబరు నెల నుంచి స్థానిక అధ్యాపకుల పర్యవేక్షణలో ప్రతి రోజూ జేఈఈ మెయిన్ ఆన్‌లైన్ తరగతులు జరుగుతు న్నాయి.విద్యార్ధులకు ఇస్తున్న జేఈఈ మెయిన్ కోచింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం 'విద్యాశక్తి'గా నామకరణం చేసింది. ఆయా కాలేజీల్లో ప్రతి రోజూ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల పాటు జేఈఈ పాఠాలను వర్చు వల్ లెవల్‌లో బోధిస్తున్నా రు. ఎంతో కఠినమైన జేఈఈ క్రాక్ చేయాలంటే శిక్షణ తప్పని సరిగా అవసరమని.. శిక్షణతోనే జేఈఈ రాసేం దుకు ఎక్కువ మంది విద్యా ర్థులు ఆసక్తి చూపిస్తున్నా రని గుంటూరులోని బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు చెబుతున్నారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ చొరవతో పేదింటి విద్యార్థులకు ఉన్నత చదువులు చదివేందుకు మార్గం సుగమం అవుతోంది. కాగా ఎంతో కఠినమైన జేఈఈ పరీక్ష ఆల్ ఇండియా స్థాయిలో జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షను ప్రతీయేట రెండు విడతల్లో నిర్వహిస్తారు. ఈ ఏడాదికి తొలి విడత జేఈఈ మెయిన్ పరీక్ష పూర్తికాగా.. ప్రస్తుతం తుది విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు స్వీకరిస్తున్నారు

# నేడు లోక్ సభలో వక్స్ సవరణ బిల్లు

న్యూ ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3

లోక్‌సభలోకి వక్ఫ్ సవరణ బిల్లును నేడు ప్రవేశపెట్టనున్నారు.. ఈ బిల్లులో 14 నిబంధనల్లో.. 25 సవరణ లు చేశారు. మొత్తం 655 పేజీల బిల్లు ఉంది. దీన్ని జనవరి 30న లోక్‌సభ స్పీకర్‌కి జేపీసీ ఛైర్మన్ జగదాంబికా పాల్ ఇచ్చారు. అందువల్ల ఇవాళ కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి లోక్‌సభలో ప్రవేశపెడతారు.ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదించింది. ఈ జేపీసీలో అధికార, ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు ఉన్నారు. అంటే.. ఈ బిల్లు పట్ల ప్రతిపక్షాలు కూడా అనుకూలంగా ఉన్న ట్లే అని అనుకోవడానికి వీల్లేదు. నిజానికి జేపీసీలో.. ప్రతిపక్ష నేతలు.. 44 మార్పులను సూచించారు. వాటిని జేపీసీ ఛైర్మన్ ఒప్పుకోలేదు. అదే సమయంలో.. ఎన్డీయే పక్షాల సభ్యులు ప్రతిపా దించిన 14 సవరణలకు మాత్రం జేపీసీ ఆమోదం తెలిపింది. వీటికి ఎన్డీయే లోని 16 మంది సభ్యులు ఆమోదం తెలపగా.. విపక్షాలకు చెందిన 10 మంది ఎంపీలు వ్యతిరేకించారు. అందువల్ల ఈ బిల్లు లోక్‌సభకు వచ్చినప్పుడు.. రచ్చ రేగే అవకాశాలు ఉన్నాయి.




# ఉప ఎన్నికలకు సిద్ధమంటున్న కేటీఆర్

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3

తెలంగాణలో ఉప ఎన్నికలు జరగనున్నాయా? ఈ దిశగా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి ప్రకటన ఏమైనా వచ్చిందా? అలాంటిదేమీ లేకున్నా.. బీఆర్ఎస్ శ్రేణులు ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలంటూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోమవారం మధ్యాహ్నం ఓ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ కు ఆయన సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కామెంట్లను ట్యాగ్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు ఆసక్తి రేకెత్తిస్తోంది. తన ట్వీట్ లో కేటీఆర్ ఏమన్నారంటే పార్టీ ఫిరాయింపుదారులను కాంగ్రెస్ పార్టీ ఇక ఎంతమాత్రం కాపాడుకోలేదు. చట్టాన్ని గుర్తు చేస్తూ ఇటీవల సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఉప ఎన్నికలు ఇక తథ్యమేనని తేలిపోయింది. వాటికి బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ టికెట్లపై ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో దాదాపుగా 10 మంది ఇటీవలే కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. తమ పార్టీ గుర్తులపై పోటీ చేసి ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరిన వారి సభ్యత్వాలను రద్దు చేయాలని బీఆర్ఎస్ అసెంబ్లీ స్పీకర్ ను కోరింది. స్పీకర్ కార్యాలయం నుంచి ఆశించిన మేర స్పందన కనిపించని నేపథ్యంలో బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన



సంగతి తెలిసిందే. గత వారం దీనిపై జరిగిన విచారణ సందర్భంగా స్పీకర్ కార్యాలయం చేస్తున్న జాప్యంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పడమంటే చర్యలు తీసుకోవడానికి ఇంకెంత సమయం కావాలని సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాకుండా ఆ గడువు అంటే మహారాష్ట్రలో మాదిరిగా అసెంబ్లీ కాలపరిమితి ముగిసే వరకా? అని కూడా కోర్టు ప్రశ్నించింది.

# హలో యూత్ కుర్రోళ్ళు ఏపీలో ఈ కఠిన చట్టం గురించి తెలుసా.. 20 ఏళ్లు జైలు శిక్ష, పాస్‌పోర్ట్ ఇవ్వరు బీ కేర్‌ఫుల్!

## ఏపీలో కఠిన చట్టాన్ని అమలు చేస్తున్నారుపోలీసులు


## ఎన్‌డీపీసీ చట్టం-1985ను కఠినంగా అమలు

## ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీపీసీ చట్టం-1985ను కఠినంగా అమలు చేస్తున్నారు

## ఈ కేసుల్లో చిక్కుకుంటే జీవితం నాశనమే

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3

గతేడాది రాష్ట్రంలో నమోదైన 25 కేసుల్లో 45 మందికి పదేళ్లకు పైగా శిక్షలు పడ్డాయి. ది నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్-1985 (ఎన్‌డీపీసీ చట్టం) ప్రకారం శిక్షలు చాలా కఠినంగా ఉంటాయని గమనించాలి. ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.. గంజాయితో పాటుగా డ్రగ్స్ తయారీ, నిల్వ, విక్రయం, కొనుగోలు, రవాణా, వినియోగం, ఎగుమతి, దిగుమతి, ప్రేరేపించడం, కుట్ర చేయడం వంటివి నేరాలుగా పరిగణిస్తారు. ఈ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కుంటున్న వ్యక్తి నేరం చేశాడని పోలీసులు, ప్రాసిక్యూషన్ నిరూపించాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరిపైనైనా ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తే.. వారు తాము ఆ నేరం చేయెులేదని నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ కేసుల్లో ఇరుక్కుంటే.. బెయిల్ రావడం చాలా కష్టమనే చెప్పాలి. కొంతమంది తెలిసి కేసుల్లో ఇరుక్కుంటున్నారు.. మరికొందరు తెలియక చిక్కుల్లో పడుతున్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే ఐజీ ఆకే రవికృష్ణ ఆధ్వర్యంలో ఈగల్ పేరుతో స్పెషల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గంజాయి సాగు, రవాణా, వినియోగం వరకూ ప్రత్యేకంగా నిఘా ఉంచుతోంది. ఈ కేసుల్లో ఉన్నవారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. ఎన్‌డీపీఎస్ చట్టాన్ని బట్టి.. ఎవరైనా కిలోల లోపు గంజాయితో దొరికిపోతే చిన్న మొత్తంగా.. అదే 20 కేజీలు, అంతకంటే ఎక్కువ దొరికితే వాణిజ్యపరంగా పరిగణిస్తారు. 20 కేజీలకుపైగా గంజాయి దొరికితే పదేళ్లకు తక్కువ కాకుండా.. 20 ఏళ్ల వరకు శిక్ష, రూ.లక్ష తక్కువ కాకుండా జరిమానా ఖాయం. అదే కిలో గంజాయితో దొరికిపోతే పదేళ్ల జైలు శిక్షతో పాటుగా జరిమానా కూడా పడుతుంది. ఒకవేళ రెండు, అంతకు మించిన కేసుల్లో దోషిగా తేలితే 30 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం




ఉంది. ఒకవేళ ఎవరైనా గంజాయి సేవిస్తే ఆరు నెలల నుంచి ఏడాది జైలు శిక్ష విధిస్తారు. దీంతో పాటుగా రూ.10-20 వేల వరకూ జరిమానా విధించే అవకాశం ఉంది. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ ద్వారా ఆస్తులు కూడబెడితే వాటిని ప్రభుత్వం జప్తు చేస్తుంది. ఇటీవల విశాఫట్నానికి చెందిన ఓ గంజాయి స్మగ్లర్ ఆస్తిని ప్రభుత్వం జప్తు చేసింది. అంతేకాదు ఈ కేసుల్లో చిక్కుకుంటే పాస్‌పోర్టులు కూడా రావు.. అలాగే ఒకసారి కేసు నమోదై అరెస్ట్ చేస్తే.. ఆ పేరు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్వహించే నిదాన్ (నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆన్ అరెస్టెడ్ నార్కో-అఫెండర్స్) పోర్టల్‌లో నమోదవుతుంది. కాబట్టి యువత ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు

# గుడుంబాస్థావరాలపై విరుసుకుబడ్డ పోలీస్

నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో గల బెస్తగూడెం గ్రామ లో సోమవారం తెల్లవారుజామున ఎస్.ఐ.కొప్పుల తిరుపతి ఆధ్వర్యంలో కాటన్ సెర్చ్ నిర్వహించారు, తనిఖీలలో భాగంగా . 2000 వేల లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి, ధ్వంసం చేశారు.ఐదుగురు సభ్యులపై కేసు నవెూదు చేశారు పోలీసుల ఆచూకీ తెలుసుకొని , పరుగులు తీసిన బెల్లం పానకం, బాధితులు . ఈ సందర్భంగా దాడుల్లో భాగంగా ఎస్.ఐ కొప్పుల తిరుపతి రావు పాల్గొన్నారు .



ఈ సందర్భంగా మాట్లాడుతూ. గంజాయి. గుడుంబా. అక్రమ వ్యాపారాలను. అరికట్టే విధంగా. ప్రజ లు పోలీస్ వారికి సహకరించాలని. సమాచారం ఇవ్వాలని. ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా సివిల్, పోలీస్, సి.ఆర్.ఎఫ్ . సిబ్బంది పాల్గొన్నారు

# చిన్నారి ఆశీర్వదించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న, యువ నేత ధనసరి సూర్య





**ములుగు మంగపేట మండలం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

సోమవారంరోజు మంగపేట మండల తిమ్మంపేట గ్రామానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ జయరాజు కుమారునీ నామకరణం/ ఉయ్యాలలో వేసే కార్యక్రమానిక, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి. సీతక్క కుమారుడు యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ధనసరి సూర్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు అదేవిధంగా ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు పుల్లూరు తిరుపతి కుమార్తె ఓని అలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు అదేవిధంగా రాజపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్ వియ్యపురాలు గత కొద్ది రోజులు క్రితం అనారోగ్యంతో స్వర్గస్తులవ్వగా వారి కుటుంబాన్ని పరామర్శించారు అదేవిధంగా వాగొడ్డు గూడెం గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ /కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చవళం వెంకటేశ్వర్లు అన్నగారు నరసింహారావు గుండెపోటుతో స్వర్గస్తులవ్వగా వారి స్వగృహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో. గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ సి ఐ మామిడి చెట్టు కోటి, మరియు జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనులు పరిశీలించిన కాంగ్రెస్ మండల నాయకులు

**ములుగు ఏటూరు నాగారం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

ఏటూరునాగారం మండల కేంద్రంలోని సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులను చేపట్టాలని దగ్గర ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యవేక్షణ అనగా ఈ రోజున కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ , ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై- జంక్షన్ దగ్గర నుండి చేపల మార్కెట్ వరకు గల ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించడం జరిగింది, నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులు చేపట్టాలని క్రేన్ ద్వారా ఎలక్ట్రికల్ పోల్స్ ఫిట్టింగ్ పనులను దగ్గర ఉండి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ఉపాధ్యక్షుడు ఎండి రియాజ్,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక,మాజీ సర్పంచ్ / మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చెల వినయ్,మాజీ ఉప సర్పంచ్ కర్ల అరుణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ బండారి లక్కీ, ముమ్మానేని రమేష్,టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి, శివాలయం ఆలయ చైర్మన్ మాడుగురి ప్రసాద్,గంపల శివకుమార్, కందుకూరి రతన్, తూర్పాటి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ కొప్పుల శ్రీనివాస్, టౌన్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈరవేణి రామ్



లాల్,మాజీ వార్డ్ మెంబెర్ కె. రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రప టానికి పాలాభిషేకం


## ములుగు జిల్లా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో



**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంఎస్సీ వర్గీకరణ పై ప్రత్యేఅసెంబ్లీ సమావేనిర్ణయం పటహర్షం మాదిగ జేఏసీ జిల్లా కార్యదర్శి యాసం శ్రీను నూగూరు వెంకటాపురం ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, మానవతా తీర్పుతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి వర్గీకరణ పై, ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన ఏకసభ్య కమిషన్ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తున్న తరుణంలో ఈనెల 5 6 తేదీలలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తుది నిర్ణయం తీసుకుపోతున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను హర్షిస్తూ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పెనుమర్తి రవి ఆదేశాల మేరకు మాదిగ చేసి రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహిస్తుందని మాదిగ చేసి ములుగు జిల్లా కార్యదర్శి యాసం శ్రీను తెలిపారు. సోమవారం.రోజు వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకుంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ చేసి నాయకులు కార్యకర్తలు కొడారి అభినయ్, బొంతల సమ్మయ్య, యాసం చరణ్, గౌతమ్, చిట్యాల శేషు, గుద్దేటి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# అయోధ్య రామమందిరం ప్రధాన పూజారికి బ్రెయిన్ స్ట్రోక్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య రామమందిరం ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. సత్యేంద్ర దాస్ వయసు 85 సంవత్సరాలు. 1992లో రామ జన్మభూమి వద్ద బాబ్రీ మసీదును కూల్చివేసిన తర్వాత, తాత్కాలిక రామ మందిరానికి పూజారిగా వ్యవహరించారు. ఇటీవల అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సమయంలోనూ సత్యేంద్ర దాస్ ప్రముఖ పాత్ర వహించారు. ప్రస్తుతం రామ మందిరానికి ఆయనే ప్రధాన పూజారి. కొన్నాళ్లుగా షుగర్, బీపీతో బాధపడుతున్న ఆయన నిన్న (ఫిబ్రవరి 2) లక్నోలోని ఓ ఆసుపత్రిలో చేరారు. అయితే, ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆరోగ్యం మరింత క్షీణించింది. అయితే తమ చికిత్సకు సత్యేంద్ర దాస్ స్పందిస్తున్నారని డాక్టర్లు వెల్లడించారు.

# సినీ ఇండస్ట్రీలో మరో విషాదం? కబాలి చిత్ర నిర్మాత ఆత్మహత్య?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

కొన్నాళ్ళ క్రితం డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయిన తెలుగు సినీ నిర్మాత కేపీ చౌదరి కన్నుమూసినట్లుగా తెలుస్తోంది. ఈ విషయాన్ని సురేఖ వాణి కూతురు హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తున్న సుప్రీత కన్ఫర్మ్ చేశారు. ఆమె తన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పెట్టి అందులో కేపీ చౌదరితో కలిసి దిగిన ఫోటో షేర్ చేశారు. అంతే కాదు సొసైటీ ఇక్కడే ఫెయిల్ అయింది, నిన్ను ఎప్పటికీ మిస్ అవుతున్నానుఅని అన్న నా బాధలు ఎవరికి చెప్పుకోవాలి? నీ బాధలు నేను వినడానికి లేకుండా చేసావు కదా అన్న.. రెస్ట్ ఇన్ పీస్ అన్న అంటూ సుప్రీత రాసుకొచ్చింది. అయితే అసలు కేపీ చౌదరి ఎలా కన్నుమూశారు అనే విషయం మీద ప్రస్తుతానికి క్లారిటీ లేదు. అప్పట్లో జరిగిన డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఆయన పేరు ప్రధానంగా వినిపించింది ఈ నేపథ్యంలో ఆయనతో కలిసి ఫోటోలు దిగిన సురేఖవాణి సహా ఆమె కుమార్తె పేర్లు కూడా అనూహ్యంగా తెరమీదకు వచ్చాయి. ఇక ఆయన గోవాలో ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తోంది. పలు సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన కేపీ చౌదరి, తాజాగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్న క్రమంలో



గోవాలో ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తోంది ఈరోజు ఉదయం పోలీ సులు వెళ్లి గది తలుపులు తెరిచి చూసేసరికి కేపీ చౌదరి ఆత్మహత్య చేసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. అయితే ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం అందాల్సి ఉంది

# కారుబాంబు పేలుడులో 15 మంది మృతి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

డమాస్కస్ : సిరియాలో కారుబాంబు పేలడంతో సుమారు 15 మంది మరణించారు. ఉత్తర సిరియా నగర శివార్లలో సోమవారం ఈ ఘటన జరిగింది. మన్‌బిజ్ నగర శివార్లలో వ్యవసాయ కార్మికులు ప్రయాణిస్తున్న వాహనం పక్కనే కారు బాంబు పేలిందని పౌర రక్షణ సంస్థ తెలిపింది. ఈ ఘటనలో 15మంది మరణించగా, వారిలో 14 మంది మహిళలు ఉన్నట్లు వెల్లడించింది. మరో 15 మంది మహిళలకు గాయాలయ్యాయని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపింది. అయితే, ఈ ఘటనలో 18 మంది మరణించినట్లు బ్రిటన్‌కు చెందిన వార్ మానిటర్ ది సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ ఓ ప్రకటనలో తెలిపారు. నెలరోజుల వ్యవధిలో మన్‌బిజ్‌లో ఇది ఏడవ కారు బాంబు పేలుడు ఘటన అని పౌర రక్షణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మునీర్ ముస్తఫా తెలిపారు. సుమారు 14 ఏళ్ల పాటు అసద్ పాలన, యుద్ధ వాతావరణం నుండి బయటపడుతున్న సమయంలో సిరియన్ పౌర ప్రాంతాలపై, పౌరులు లక్ష్యంగా జరుగుతున్న ఈ దాడులు ప్రజలను భయానికి గురిచేస్తున్నాయని అన్నారు. ఈ దాడులు సిరియాలో మానవతా పరిస్థితిని మరింత దిగజార్చిందని చెప్పారు. శనివారం మన్‌బిజ్‌లో జరిగిన కారుబాంబు దాడిలో నలుగురు మరణించగా, తొమ్మిది మంది గాయపడిన సంగతి తెలిసిందే.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన మోహన్ బాబు, మంచు మనోజ్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

హైదరాబాద్: టాలీవుడ్ సినీ నటుడు మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ ఈరోజు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం కింద తనకు రక్షణ కల్పించాలంటూ కొన్ని రోజుల క్రితం తన ప్రతినిధి ద్వారా మోహన్ బాబు ఒక లేఖను పంపించారు. బాలాపూర్ మండలం జల్‌పల్లి గ్రామంలో తాను నివాసం ఉంటున్న ఇంట్లోకి మనోజ్ అక్రమంగా ప్రవేశించారని, ఆస్తులు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారని ఆయన ఆ లేఖలో



పేర్కొన్నారు. మోహన్ బాబు వేసిన పిటిషన్‌పై ఇటీవల రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎదుట మంచు మనోజ్ విచారణకు హాజరై వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో నేడు మోహన్ బాబు కలెక్టర్‌ను కలవడానికి వచ్చారు. ఆ తరువాత మంచు మనోజ్ కూడా కలెక్టరేట్‌కు వచ్చి అధికారులను కలిశారు.

# రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు

## ఏపీకి రికార్డ్ స్థాయి కేటాయింపులు




**ఢిల్లీ/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 3**

ఏపీకి రూ.9,417 కోట్లు కేటాయింపు–అశ్వినీ వైష్ణవ్ రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5337 కోట్లు కాజీపేటలో రైల్వేప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తాం ఇప్పటి వరకు తెలంగాణకు రూ.41,677 కోట్లు మంజూరు త్వరలో తెలంగాణకు నమో భారత్, అమృత్ భారత్ రైళ్లు –రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఏపీలో రూ.84,559 కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయి ఏపీలో 74 రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేశాం 1560 కి.మీ.కొత్త రైల్వేలైన్ ఏర్పాటు చేశాం –రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

# ఆశాజనకంగా ఆయిల్ ఫాం సాగు

**నివాస్ న్యూస్ ప్రతినిది** అశ్వారావుపేట : ఆయిల్ ఫాం గెలల ధర గత ఏడాది డిసెంబర్ కంటే ఈ ఏడాది జనవరి లో టన్నుకు రూ.19 తగ్గింది.2024 డిసెంబరులో నెలలో రూ.20,506 లు పలికిన గెలల ధర జనవరిలో రూ.20,487 లు పలికింది. టీజీ ఆయిల్ ఫెడ్ ఎండీ, ఉద్యానశాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారి యాస్మిన్ బాషా సమక్షంలో ఆయిల్ గెలల ధరను శనివారం నిర్ణయించారు. తగ్గిన గెలల ధర జనవరి నెలలో సేకరించిన గెలలకు వర్తిస్తుందని టీజీ ఆయిల్ ఫెడ్ జీఎం సుధాకర్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ఏడాది ఆయిల్ ఇయర్ నవంబర్ ప్రారంభం నుండి గెలలు పెరుగుతూ అదే క్రమంలో ధరలు సైతం నిలకడగా ఉండటంతో ఆయిల్ ఫాం సాగు ఈ ఏడాది రైతుల్లో ఆశలు చిగురించే లా ఉన్నాయి. గత రెండేళ్ళ ఆయిల్ ఇయర్ ల కంటే ఈ ఏడాది ఆయిల్ ఇయర్ లో నవంబర్ నుండి గెలల దిగుబడి క్రమంగా పెరుగుతూ టన్ను గెలలు ధరలు రూ.20 వేలకు తగ్గకుండా ఉండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయిల్ ఇయర్ ప్రతీ ఏడాది నవంబర్ ఒకటో తేదీ నుండి వచ్చే ఏడాది అక్టోబర్ 31 వరకు ప్రమాణంగా పరిగనిస్తారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు మృతి



**నివాస్ న్యూస్ ప్రతినిధి** రాయ్‌పూర్ :ఛత్తీస్‌గఢ్ కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మావోయిస్టు మరణించారని పోలీసులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ సందర్భంగా కాంకేర్, నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దులోని అడవిలో ఆదివారం మధ్యాహ్నం కాల్పులు జరిగాయని అన్నారు. నార్త్ బస్తర్, మాద్ డివిజన్‌లకు చెందిన మావోయిస్టులు ఈ ప్రాంతంలో ఉన్నారన్న సమాచారం మేరకు జిల్లా రిజర్వ్‌గార్డ్ (డిఆర్‌జి), సరిహద్దు భద్రతా దళం (బిఎస్‌ఎఫ్)ల సంయుక్త బృందం గాలింపు చేపట్టిందని అన్నారు. ఎన్‌కౌంటర్ తర్వాత ఘటనా స్థలం నుండి ఓ మావోయిస్టు మృతదేహాన్ని, తుపాకీని స్వాధీనం చేసుకున్నారని అన్నారు. ఘటనా స్థలం నుండి భద్రతాదళాలు తిరిగి రాలేదని, ఎన్‌కౌంటర్‌కు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి వుందని ఆ ప్రకటనలో తెలిపారు. శనివారం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఏడాది జనవరి నుండి ఛత్తీస్‌గఢ్‌లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 50 మంది మావోయిస్టులను మట్టుబెట్టారు. కాంకేర్ సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్‌లో అత్యధికంగా 34 మంది మావోయిస్టులు మరణించారు. జనవరి 20–21 తేదీలలో రాయ్‌పూర్ డివిజన్ పరిధిలోని గరియాబంద్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 16 మంది మావోయిస్టులు మరణించారు. గతేడాది వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో 219 మందిమావోయిస్టులను భద్రతా దళాలు మట్టుబెట్టిన సంగతి తెలిసిందే.

# ప్రచారానికి తెర- భద్రత కట్టుదిట్టం

న్యూఢిల్లీ,నివాస్ న్యూస్ ప్రతినిధి దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగిసింది. ఇక్కడి 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో దేశ రాజధానిలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. 220 కంపెనీల పారామిలటరీ బలగాలను మోహరించారు. 19 వేల హోంగార్డులు, 35 వేల 626 మంది దిల్లీ పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. దిల్లీలో కోటి 56 లక్షల మంది ఓటర్ల కోసం 13,766 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలిసారి క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్-క్యూ ఎం ఎస్ ను భారత్‌లో ఎన్నికల సంఘం ప్రవేశపెడుతోంది. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రద్దీ ఎలా ఉందో 'దిల్లీ ఎన్నికలు-2025 యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇప్పటికే దాదాపు 7 వేల మంది సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2015 దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 70 స్థానాలకు గాను 67 చోట్ల జయభేరి మోగించింది. బీజేపీ కేవలం మూడు చోట్ల మాత్రమే నెగ్గింది. 2020 దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 62 చోట్ల ఆమ్ఆద్మీ పార్టీ నెగ్గింది. బీజేపీకి 8 స్థానాలు దక్కాయి. ఈ రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ ఖాతా తెరవలేకపోయింది. ఈసారి ఎవరు దిల్లీ పీఠాన్ని కైవసం చేసుకుంటారో ఫిబ్రవరి 8న జరిగే ఓట్ల లెక్కింపు తర్వాత తేలనుంది.



దిల్లీ ఎన్నికల గురించి 8 కీలక అంశాలు

దిల్లీలో ఈసారి హోరాహోరీ పోరు నెలకొంది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించారు. కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రల్లో ఉచితాలకు ఓట్లు రాలడం వల్ల దిల్లీలోనూ పోటాపోటీగా ఈ పార్టీలు ఉచితాలను ప్రకటించాయి. కాంగ్రెస్ కూడా తమేమీ తక్కువ కాదన్నట్లు ఉచిత హామీలు ఇచ్చింది. కులగణన చేపడతామని ప్రకటించింది. పోలింగ్ తేదీ సమీపించిన వేళ ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో ఆదాయ పన్ను మినహాయింపును 12 లక్షల రూపాయలకు పెంచడం ద్వారా బీజేపీ మధ్యతరగతి ఓటర్లను ఆకట్టుకునే యత్నం చేసింది. ఎన్నికలకు ముందుగానే పార్టీలు సంక్షేమ పథకాల అర్హులను గుర్తించే దరఖాస్తుల ప్రక్రియను చేపట్టాయి. అవినీతి వ్యతిరేక పునాదులపై పుట్టిన ఆప్- అవినీతి ఆరోపణల ఊబిలో కూరుకుపోయింది. దీంతో ఆ పార్టీ ప్రతిష్ఠ మసకబారింది! అయితే దిల్లీలో పదేళ్లుగా విద్య, వైద్యంలో చేపట్టిన చర్యలతోపాటు ఉచిత విద్యుత్, తాగునీరు గత రెండు ఎన్నికల్లో అద్భుత ఫలితాలనిచ్చాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమూ ఆ పార్టీకి కలిసివచ్చింది. ఈసారీ అదే మంత్రాన్ని నమ్ముకుంది ఆప్. దిల్లీలో చాలా మంది ఓటర్లు కలుషిత నీరు, దారుణమైన రోడ్ల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా యమునా నదిలో కాలుష్యం ఈసారి ఎన్నికల ప్రచారంలో హాట్‌టాఫిక్‌గా మారింది. దీనిపైనే అధికార పక్షాన్ని విపక్షాలు నిలదీశాయి. తీవ్ర ఆరోపణలు చేశాయి. 2013 వరకు 15ఏళ్లపాటు దిల్లీలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ గత రెండు ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. ఆప్, బీజేపీ మధ్య పోరులో కాంగ్రెస్ ఊసులో లేకుండా పోయింది. ఈసారి మాత్రం ఉనికిని చాటుకోవాలని కాంగ్రెస్ తీవ్రంగా యత్నించింది. 1998 నుంచి దిల్లీలో అధికారంలో లేకపోవడం వల్ల ఈసారి ఎలాగైనా పట్టు సాధించడానికి బీజేపీ సర్వశక్తులూ ఒడ్డింది. తనకు బలమున్న నియోజకవర్గాలపైనే కాకుండా ఆప్ బలంగా ఉన్న వాటిపైనా దృష్టి సారించింది. సంఘ్ పరివార్‌తోపాటు అనుబంధ సంఘాలతో ఈ ప్రాంతాల్లో ప్రచారం చేసింది. ఏఐ సాంకేతికతతో సృష్టించిన స్పూఫ్‌లు, పదునైన రాజకీయ విమర్శలతో ఈసారి దిల్లీ ఎన్నికల ప్రచారం వాడీవేడిగా సాగింది. అన్ని పార్టీలకు చెందిన ముఖ్యనేతలు హస్తినలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీజేపీని- భారతీయ అబద్ధాల పార్టీ, దూషించే పార్టీ అని ఆమ్ ఆద్మీ పార్టీ అభివర్ణించింది. ఆప్‌ను ఓ విపత్తుగా, కేజ్రీవాల్‌ను ప్రకటనల మంత్రిగా ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కేజ్రీవాల్‌ను నకిలీ అంటూ, మోదీ చోటా రీఛార్జ్ అంటూ విమర్శించింది. తో సృష్టించిన మీమ్స్, డిజిటల్ ప్రచారాలు దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ముఖ్య భూమిక పోషించాయి.

# వెయిట్ లిఫ్టర్‌కు అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ఉత్తరాఖండ్‌లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఏపీకి మెడల్స్ క్యూ కడుతున్నాయి. పురుషుల 67 కిలోల విభాగంలో నీలం రాజు, 71 కేజీల మహిళల విభాగంలో పల్లవి ఇప్పటికే స్వర్ణ పతకాలు గెలుపొందారు. తాజాగా 87 ప్లస్ కిలోల కేటగిరీలో విజయనగరం జిల్లాకు చెందిన టి.సత్యజ్యోతి విజయ ఢంకా మోగించారు. కాంస్యం పథకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. కాగా, ఇప్పుడు సత్యజ్యోతికి ప్రశంసలు వెల్లువలా వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ యువ క్రీడాకారిణిని అభినందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్లు చేశారు.

సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు..


ఉత్తరాఖండ్ వేదికగా 38వ జాతీయ క్రీడల్లో 87ం కిలోల



వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కాంస్య పతకం గెలుచుకున్న విజయనగరానికి చెందిన టి.సత్యజ్యోతికి అభినందనలు. అమ్మా.. దేవుడు నీకు మరింత శక్తిని ఇవ్వాలని, నిరంతరం నువ్వు విజయాలు సాధించాలని కోరుకుంటున్నా" అంటూ ట్వీట్ చేశారు.

# ఏపీలో రైల్వే అభివృద్ధికి రూ.9,417 కోట్లు - మరిన్ని నమోభారత్, వందేభారత్ రైళ్లు: అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి ఏపీలో రైల్వే అభివృద్ధికి రూ.9,417 కోట్లు కేటాయించామని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. యూపీఏ కంటే ఈ కేటాయింపులు 11 రెట్లు ఎక్కువ అని అన్నారు. ఏపీలోని 73 స్టేషన్ల రూపురేఖలను పూర్తిగా మారుస్తున్నామని వెల్లడించారు. దిల్లీలో మీడియాతో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడారు. అందుకే బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదు: ఏపీ నుంచి తెలంగాణ, ఒడిశా, తమిళనాడుకు రైల్వే లైన్ల అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. ఏపీకి మరిన్ని నమోభారత్, వందేభారత్ రైళ్లు కేటాయించామని, రైళ్ల వేగం మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతికత సాయంతో రైల్వేల అభివృద్ధి జరుగుతోందని స్పష్టం చేశారు. ఏపీలో ఇప్పటికే అనేక రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయన్న మంత్రి, అందుకే ఏపీ రైల్వే ప్రాజెక్టుల గురించి బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించలేదని చెప్పారు. రైల్వే ప్రాజెక్టుల కేటాయింపులో తెలంగాణకు అన్యాయం ఏమీ జరగలేదని అన్నారు. ఏపీలో అన్ని రైల్వే లైన్ల విద్యుదీకరణ పూర్తైందని వెల్లడించారు. పేదవర్గాల కోసం అమృత్ భారత్ రైళ్లు : ముఖ్యమైన స్టేషన్ల పరిధిలో రక్షణ వ్యవస్థ కవచ్ ఏర్పాటు చేస్తున్నామని కేంద్రమంత్రి అన్నారు. పేదవర్గాల కోసం అమృత్ భారత్ రైళ్లు నడుపుతున్నామని పేర్కొన్నారు. అమృత్ భారత్ రైళ్ల ద్వారా పేదలు ఎక్కువగా లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఇటీవల స్విట్జర్లాండ్ వెళ్లి అక్కడి రైల్వే ట్రాక్‌లను పరిశీలించినట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. రైల్వే ట్రాక్‌ల నిర్వహణలో స్విట్జర్లాండ్ వ్యవస్థను పాటిస్తామని స్పష్టం చేశారు. ఏపీకి వందేభారత్ స్లీపర్ రైళ్లు: ఏపీలో రైల్వే ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబును కలిసి చర్చించామని విజయవాడ రైల్వే




డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వేగంగా ప్రాజెక్టుల పనులు చేపడుతున్నామని, వచ్చే నాలుగేళ్లలో రైల్వే లైన్ల అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు. ఏపీకి వందేభారత్ స్లీపర్ రైళ్లు కావాలని ప్రతిపాదనలు ఉన్నాయని నరేంద్ర ఎ.పాటిల్ చెప్పారు. విశాఖ-తిరుపతి మధ్య స్లీపర్ రైళ్లు ఎక్కువగా కావాలని, విజయవాడ రైల్వే స్టేషన్‌ను ఎన్ఎస్‌జీ-1 కేటగిరీలో చేర్చినట్లు వెల్లడించారు. రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.271 కోట్లు కేటాయించారని, విశాఖ-విజయవాడ లైనులో ఆటోమెటిక్ సిగ్నలింగ్ పూర్తి చేస్తున్నామని అన్నారు.

# "హాఫ్ ఇంజన్ సర్కార్" అంటూ.. కేజ్రీవాల్‌కు ఝలక్ ఇస్తూ చంద్రబాబు సంచలన కామెంట్స్

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని "హాఫ్ ఇంజన్ సర్కార్" అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. యమునా అత్యంత కలుషితమైన నది అని చంద్రబాబు నాయుడు అన్నారు. పదేళ్లలో ఆమ్ ప్రభుత్వం కాలుష్యాన్ని నియంత్రించలేకపోయిందని చెప్పారు. ఢిల్లీలో అభివృద్ధి పనులు చేయాలంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ఢిల్లీ, పంజాబ్‌లో ఆప్ అధికారంలో ఉందని, ఆప్‌ది మొత్తం వైఫల్యం చెందిన మోడల్ అని చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో డ్రైనేజీ నీటికి, తాగునీటికి మధ్య తేడా లేదని విమర్శించారు. నీటి నాణ్యత బాగోలేదని చెప్పారు. ఢిల్లీలో ఆప్ సర్కారు పాలనలో జరిగిన అవినీతి గురించి కూడా చంద్రబాబు ప్రస్తావించారు. ఇతర కుంభకోణాలతో పోల్చి చూస్తే.. మద్యం కుంభకోణం మరింత నీచమని చెప్పారు. ఇటువంటి ఆప్ మోడల్ దేశానికి మంచిది కాదని అన్నారు. సంపదను సృష్టించిన నాయకుడే, సంపదను పంచడం గురించి మాట్లాడాలని చంద్రబాబు నాయుడు అన్నారు. సరైన పార్టీని ఎన్నుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని చంద్రబాబు



నాయుడు చెప్పారు. ఢిల్లీ రెండు రకాల కాలుష్యాలతో బాధపడుతోందని, ఒకటి వాయు కాలుష్యమైతే, రెండోది రాజకీయ కాలుష్యమని చెప్పారు. ఈ రెండింటినీ తప్పించాలని తెలిపారు.

# ట్రంప్ నిబంధనలు - పేరెంట్స్‌లో టెన్షన్.. టెన్షన్!

**అమెరికాలో కొనసాగుతున్న**
**కఠినతరం చేసిన ఇమ్మిగేషన్ అధికారులు**
**పార్ట్ టైమ్ ఉద్యోగాలకు ప్రవాస భారతీయ విద్యార్థుల స్వస్తి**
**నెలకు రూ.1,70,000 ఆదాయం కోల్పోతున్న భారతీయులు**
**ఫీజులు, ఖర్చులకు పంపుతున్న తల్లిదండ్రులు**
**నెలకు రూ.80,000 పంపించడం పెను భారం**
**అమెరికాలోని వ్యాపార సంస్థల్లో సిబ్బంది కొరత**

హైదరాబాద్, నివాస్ న్యూస్ ప్రతినిధి అమెరికా అధ్యక్షుడుగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టాక.. అక్కడ చదువుకుంటున్న విదేశీ విద్యార్థులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా భారతీయ విద్యార్థులు ఆర్థిక సమస్యలతో విలవిల్లాడిపోతున్నారు. తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందో అని అమెరికాలోని విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు టెన్షన్ పడుతున్నారు. ఒకవైపు రూపాయి మారకం విలువ కంటే అమెరికా డాలర్ విలువ పెరిగిపోతోంది. మరోవైపు క్యాంపస్ బయట పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేయడానికి వీల్లేదని ట్రంప్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇమ్మిగ్రేషన్ అధికారులు అక్రమ వలసదారులను గుర్తించేందుకు సోదాలు చేస్తున్నారు. దీంతో ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ప్రస్తుతానికి పార్ట్-టైమ్ ఉద్యోగాలు మానేశారు. దీంతో ఫీజులు కట్టడానికి డబ్బులు లేకపోవడం, అక్కడి విద్యార్థులు పూర్తిగా తల్లిదండ్రులపై ఆధారపడుతున్నారు. ఫలితంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు.

అమెరికాలో పార్ట్ టైమ్ జాబ్‌ల నిబంధనలు ఇలా

ఎఫ్-1 వీసాతో అమెరికాలో చదువుకునే విద్యార్థులు వారానికి 20 గంటల వరకు క్యాంపస్ లోపల మాత్రమే పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేసుకోవచ్చు. వేసవి సెలవులు లేదా సెమిస్టర్ విరామ సమయంలో వారానికి 40 గంటలు పని చేయవచ్చు. కానీ క్యాంపస్ బయట పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేయడానికి అనుమతి లేదు. అయితే, క్యాంపస్ లోపల ఉద్యోగాలు అందరికీ దొరకవు. అలాగే క్యాంపస్‌లో జీతాలు తక్కువగా ఉంటాయి. ఈ కారణంగా చాలా మంది విద్యార్థులు క్యాంపస్ బయట పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేయాల్సి ఉంటుంది. క్యాంపస్‌లో వారానికి 20 గంటలు పనిచేస్తే భారతీయులు నెలకు వెయ్యి డాలర్లు సంపాదిస్తారు. అదే అమెరికన్లకు అయితే మూడు వేల డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే విదేశీ విద్యార్థులకు మాత్రమే పార్ట్ టైమ్ జాబ్‌లు దొరుకుతుంటాయి. ఈ ఆదాయంతో విద్యార్థులు తమ జీవన వ్యయం, ఫీజులను భరిస్తూ, తల్లిదండ్రులపై ఆర్థిక భారం లేకుండా చూసుకుంటారు.



ప్రస్తుతం పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారిపోయాయి.

పార్ట్ టైమ్ జాబ్ పోవడంతో

ఇప్పటికే చాలా మంది విద్యార్థులు తమ విద్యా కోర్సులు పూర్తయిన తర్వాత ఉద్యోగ వేటలో ఉంటూ పార్ట్ టైమ్ జాబ్ చేసుకుని అమెరికాలో జీవనం సాగిస్తున్నారు. వారానికి 40 గంటలు పనిచేస్తే సుమారు రెండు వేల డాలర్ల ఆదాయం వస్తుంది. ఇండియన్ కరెన్స్ ప్రకారం నెలకు సుమారు 1,70,000/- ఆదాయం వస్తుంది. అక్కడ అన్ని ఖర్చులు పోనూ రూ.80, 000 మిగులుతుంది. ప్రస్తుతం ఇమిగ్రేషన్ అధికారుల దాడులతో పార్ట్ టైమ్ ఉద్యోగాలు మానేసిన వారు ఈ ఆదాయం కోల్పోయారు. దీంతో వారి తల్లిదండ్రులు నెలకు రూ.80,000లు ఇండియా నుంచి పంపించాల్సి ఉంటుంది. దీంతో ఇక్కడ నుంచి తల్లిదండ్రులు రూ.80000 లు పంపించడంపెను భారంగా మారింది.

ఇమిగ్రేషన్ అధికారుల కఠిన చర్యలు

అమెరికాలో ఇమ్మిగ్రేషన్ అధికారులు చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. క్యాంపస్ బయట పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేసే విద్యార్థులపై కఠినంగా చర్యలు తీసుకుంటున్నారు. వీరిని పట్టుకుంటే, వీసా రద్దు చేసి స్వదేశానికి పంపిస్తారని ప్రకటించారు. ఇలాంటి పరిస్థితి ఎదురైతే, భవిష్యత్తులో అమెరికాకు వెళ్లడం కష్టమవుతుందని భయపడుతున్న విద్యార్థులు పార్ట్-టైమ్ ఉద్యోగాలు మానేస్తున్నారు. కొన్ని నెలల తర్వాత పరిస్థితి మెరుగుపడుతుందని ఆశిస్తున్నారు. అప్పటివరకు, నెలవారీ రూమ్ అద్దె, భోజనం, ఇతర ఖర్చులకు భారతదేశంలోని తల్లిదండ్రుల నుంచి డబ్బు అడుగుతున్నారు.

అమెరికాలో పార్ట్ టైమ్ జాబ్ మీద జీవనం సాగిస్తున్న భారతీయులు

అమెరికా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 'ఓపెన్ డోర్' నివేదిక ప్రకారం, 2023-24లో అమెరికాలోని అంతర్జాతీయ విద్యార్థుల్లో భారతీయులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. అమెరికాలో 11.26 లక్షల మంది విదేశీ విద్యార్థులు ఉండగా, అందులో భారతీయ విద్యార్థులు 3.30 లక్షల మంది ఉన్నారు. అంటే, ప్రతి 100 మంది అంతర్జాతీయ విద్యార్థుల్లో దాదాపు 30 మంది భారతీయులు. వీరిలో తెలుగు రాష్ట్రాల వారు 56% మంది ఉన్నారు. వీరంత పార్ట్ టైమ్ జాబ్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న వారే.

ఏప్రిల్‌లో సర్దుకుంటుంది

అమెరికా నిబంధనలతో అక్కడి వ్యాపార సంస్థల్లో సిబ్బంది కొరత ఏర్పడింది. వరల్డ్ వైడ్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్స్ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఒక హోటల్లో 10 మంది సిబ్బంది ఉంటే, అందులో ఏడు-ఎనిమిది మంది భారతీయ విద్యార్థులు పార్ట్-టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారు. ఇప్పుడు వారందరూ ఉద్యోగాలు మానేస్తే, వ్యాపారాలు దెబ్బతింటాయి. ఈ పరిస్థితిలో ఏప్రిల్ వరకు మాత్రమే పార్ట్-టైమ్ ఉద్యోగాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించవచ్చు అనే అభిప్రాయాలు ఉన్నాయి. ఆ తర్వాత పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంది. అంతవరకు ఏమి జరుగుతుందో చూద్దాం.

# చెట్టు కింద విద్యార్థులతో మోదీ ముచ్చట్లు.. పిల్లల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోందన్న ప్రధాని

న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యార్థుల భవిష్యత్తు కంటే సొంత ప్రతిష్టను పెంచుకునేందుకే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోందని అన్నారు. ఢిల్లీ విద్యార్థులతో మోదీ సోమవారం నాడు ముఖాముఖీ సంభాషించారు. ఆప్ విద్యా విధానంపై విమర్శలు గుప్పించారు. 'తొమ్మిదవ తరగతి దాటి చదివేందుకు ఢిల్లీ పాఠశాలల్లో విద్యార్థులను వాళ్లు (ఆప్ ప్రభుత్వం) అనుమతించడం లేదని విన్నాను. పాస్ గ్యారెంటీ అనుకున్న వాళ్లనే పైతరగతులకు పంపిస్తున్నారని తెలిసింది. సరైన రిజల్ట్స్ రాకపోతే ప్రభుత్వం పరువు పోతుందని వారు భావిస్తున్నారు. ఇది విద్యావ్యవస్థలో నిజాయితీ లోపించడమే అవుతుంది" అని విద్యార్థులతో ప్రధాని అన్నారు. 9,11 తరగతుల్లో ఫెయిలవుతున్న విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందంటూ గతంలో పలు కథనాలు వచ్చిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

అభివృద్ధి గాలులు వీస్తున్నాయి..


ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగియనుండటంతో ప్రధానమంత్రి గత కొద్దిరోజులుగా వరుస ర్యాలీల్లో పాల్గొంటూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారంటూ ప్రచారం సాగించారు. ఆదివారంనాడు ఆర్కే పురం ర్యాలీలో వసంత పంచమి రాకతో వాతావరణంలో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని, ఢిల్లీలో మరికొద్ది రోజుల్లో అభివృద్ధి గాలులు వీచనున్నాయని అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందన్నారు. ఆప్ ప్రభుత్వం 11 ఏళ్లు వృథా చేసిందని, ఢిల్లీ ప్రజలకు సేవ చేసే ఒక్క



అవకాశం తమకు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్య పరిష్కారానికైనా తాను వెనుకాడేదని లేదని హామీ ఇచ్చారు. ఢిల్లీలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. ఒక్క మురికివాడను కూడా కూల్చే ప్రసక్తి లేదని, మురికివాడల్లో నివసించే వారికి కేవలం రూ.5కే పూర్తి పోషకాహారం అందిస్తామని, ఆటోడ్రైవర్లు, డొమెస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

# 60 పథకాలకు నిధులు కట్

అమరావతి:నివాస్ న్యూస్ ప్రతినిధి కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారీగా కోత వేసింది. మొత్తం 150 వరకూ ఈ పథకాలు ఉండగా వీటిలో 60 పథకాలకు 2024-25 బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించినా ఖర్చు చేసే విషయానికి వచ్చే సరికి చేతులెత్తేసింది. తాజా బడ్జెట్‌లో రివైజ్డ్ ఎస్టిమేట్స్ (సవరించిన అంచానాలు)ను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. సామాన్యులకు మేలు చేసే పథకాలకు కోత వేసింది. రక్షణ రంగంలో చేపట్టిన పథకాలకు అరకొర నిధులు పెంచింది. భారీగా కోత విధించిన పథకాల్లో ముఖ్యంగా ప్రతి ఇంటికీ కుళాయి నిరందించేందుకు ఏర్పాటుచేసిన జల్ జీవన్ మిషన్‌కు ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.70,163 కోట్లు కేటాయించగా, సవరించి రూ.22,694 కోట్లకు పరిమితం చేశారు. గ్రామీణ పేదల ఇళ్ల నిర్మాణానికి రూపొందించిన పిఎంఎవై(జి)కి కేటాయించిన రూ.54,500 కోట్లను సవరించి రూ.32,426 కోట్లకే పరిమితం చేశారు. పట్టణ పేదల ఇళ్ల నిర్మాణం కోసం తీసుకొచ్చిని పిఎంఎవై(అర్బన్) పథకంలో రూ.30,171 కోట్లను సవరించి 13,670 కోట్లకు కుదించారు. గ్రామీణ రహదారుల నిర్మాణ



పథకమైన పిఎంజిఎస్‌వైకి రూ.19,500 కోట్లను సవరించి రూ.14,500 కోట్లకు కుదించారు. న్యూ ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీంకు కేటాయించిన రూ.10,000 కోట్లను రూ.6,799 కోట్లకు తగ్గించారు. ఎల్‌పిజి డిబిటి పథకంలో రూ.1,500 కోట్లను రూ.500 కోట్లకు కోత వేశారు. విద్యార్థుల కోసం రూపొందించిన న్యూ ఇంటర్ షిఫ్ ప్రోగ్రామ్‌కు రూ.2,000 కోట్లను రూ.380 కోట్లతో సరిపెట్టారు. నదుల అనుసంధానం పథకానికి రూ.4,000 కోట్లను రూ.2,000 కోట్లకు తగ్గించారు. పిఎం పోషణ్‌కు రూ.12,467 కోట్లకు రూ.10,000 కోట్లకు కుదించారు.

# పసి కాయంపై పశు గాయం..



సత్తెనపల్లి :నివాస్ న్యూస్ ప్రతినిధి అల్లారుముద్దుగా చూసుకోవడం అటుంచితే ముద్ద అన్నం పెట్టడానికి కూడా ఆ తల్లికి చేతులు రాలేదు. పసి దేహంపై పశువులా వాతలు పెట్టడం.. ఒక తల్లికి ఇది ఎలా సాధ్యం అనేంతగా ఆమె చర్యలు విస్మయానికి గురి చేశాయి. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని చిన్నారి కుమార్తెను అట్లకాడతో వాతలు పెట్టి హింసించడమే కాకుండా అన్నమూ పెట్టకుండా వీధిన పడేసిన ఘటన సత్తెనపల్లి పట్టణంలో కలకం రేపింది. గుంటూరుకు చెందిన మాధవి భర్త నాలుగేళ్ల కిందట చనిపోయాడు. దీంతో తన ఆరేళ్ల కుమార్తెతో కలిసి సత్తెనపల్లిలోని ఓ అద్దె ఇంట్లో కొన్ని నెలలుగా మాధవి నివాసం ఉంటోంది. ఈ క్రమంలో మాధవి మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకోగా అందుకు ఇల్లు అద్దెకిచ్చిన మహిళా సహకరిస్తోంది. తన చర్యలకు కుమార్తె అడ్డుగా ఉందని భావించిన మధవితోపాటు ఇంటి ఓనర్ అయిన మహిళ సైతం బాలికను చిత్రహింసలకు గురిచేస్తున్నారు. ఐదు రోజులుగా అన్నం పెట్టలేదు. ఆకలేస్తోందని అడిగితే ఒళ్లంతా అట్లకాడతో వాతలు పెట్టారు. తీవ్రంగా కాలిన గాయాలతో అల్లాడిన చిన్నారి వేధిస్తున్న గాయాలతోపాటు ఆకలితో కడుపు మాడుతుండడంతో రైల్వేస్టేషన్ రోడ్డులోని చెత్తకుప్పల వెంట పదార్థాలు ఏరుకుని ఆకలి తీర్చుకునే ప్రయత్నం చేసింది. ఇది గమనించిన స్థానికుడొకరు 1098కి ఫిర్యాదు చేయగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్ చిన్నారి ఇంటికెళ్లారు. ఇది గమనించిన ఇంటి ఓనర్ తన పెంపుడు కుక్కను వారిపైకి ఉసిగొల్పింది. మాధవికి పెళ్లే కాలేదని, ఆమెకు కూతురు ఎక్కడిదని బుకాయించింది. దీంతో వారిద్దర్నీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా కుమార్తె ఉన్నట్లు అంగీకరించారు. చిన్నారిని అధికారులకు కనిపించకుండా దుస్తులు పెట్టే ర్యాక్‌లో దాచినట్లు చెప్పగా పోలీసులెళ్లి పాపను కాపాడి తీసుకొచ్చారు. బాలిక శరీరంపై ఉన్న వాతలు, దెబ్బలు చూసిన పోలీసులు, ఐసిడిఎస్ సిబ్బంది విస్మయానికి గురయ్యారు. వెంటనే బాలికను నరసరావుపేటలోని శిశు సంరక్షణ కేంద్రానికి తరలింకి కేసు నమోదు చేశారు.

# పలాస రైల్వే స్టేషన్ ను పరిశీలించిన భువనేశ్వర్ రైల్వే జనరల్ మేనేజర్



పలాస (శ్రీకాకుళం) :నివాస్ న్యూస్ ప్రతినిధి పలాస రైల్వే స్టేషన్ ను భువనేశ్వర్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ పంక్వాల్ సోమవారం ఉదయం పరిశీలించారు. అనంతరం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆయన్ని మర్యాదపూర్వకంగా కాశీబుగ్గ రైల్వే వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. విభిన్న ప్రతిభ వంతులకు స్టేషన్ లో బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేయాలని కోరారు. పలాస, మందస రోడ్, పూండి రైల్వే స్టేషన్ పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఆమెతో పాటు ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు లడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు డొక్కరి శంకర్ కొరికాన శంకర్ పాల్గొన్నారు.

# తిరుపతిలో ఉద్రిక్తత - డిప్యూటీ మేయర్ ఎన్నికలు వాయిదా

తిరుపతి : నివాస్ న్యూస్ ప్రతినిధి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో ఎన్నికలు బుధవారానికి వాయిదాపడ్డాయి. ఓటింగ్ కోసం వచ్చిన తమపై కూటమి నేతలు దాడి చేశారని తిరుపతి ఎంపీ గురుమూర్తి ఆరోపించారు. కార్పొరేటర్లు వస్తున్న బస్సుపై కూటమి నేతలు దాడి చేసి తమను అడ్డుకున్నారని చెప్పారు. బస్ టైర్లకు గాలి తీసేసి, తాళాలు లాక్కుని తమ కార్పొరేటర్లను బలవంతంగా తీసుకెళ్లడానికి ప్రయత్నించారన్నారు. అయినప్పటికీ పోలీసులు చూస్తూ ఉండిపోయారని ఎంపీ ఆరోపించారు. ఉద్రిక్తతల నడుమ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నికలను అధికారులు బుధవారానికి వాయిదా వేశారు. వైసిపి కార్పొరేటర్లు చాలామంది కిడ్నాప్ గురి కావడం, ఓటింగ్‌కు రానివ్వకుండా కూటమి ప్రభుత్వం నేతలు అడ్డుకోవడంతో ఎన్నికలు ఆగాయి. సహజంగా 26 మంది కార్పొరేటర్లు ఉంటే ఎన్నికలు జరుగుతాయి. కానీ కేవలం 23 మంది మాత్రమే



కార్పొరేటర్లు ఉండడం వల్ల డిప్యూటీ మేయర్ ఎన్నికలు వాయిదాపడ్డాయి.

# కేతిరెడ్డి పెద్దారెడ్డి గృహ నిర్భంధం

యల్లనూరు (అనంతపురం) నివాస్ న్యూస్ ప్రతినిధి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తిమ్మంపల్లిలోని తన స్వగృహం లో సోమవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి నియోజకవర్గం లోని తన స్వగఅహనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుపడుతున్నారని ఇటీవల కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. దీంతో కోర్టు ఉత్తర్వుల మేరకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఫిబ్రవరి 3న తాడిపత్రి కి వెళుతున్నట్లు ప్రకటించారు. దీంతో ఈరోజు తన నివానం నుండి తాడివత్రి కి బయలుదేరుతున్న విషయం తెలుసుకున్న సింగనమల నియోజకవర్గ సిఐ, పుట్లూరు సిఐ సత్యబాబు సుమారు 200 మంది



పోలీసులతో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి కి నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి అవరోధాలు ఎన్ని కలిగించిన తాడిపత్రి కి వెళ్లకుండా అడ్డుకోలేరని అన్నారు. చట్టం పై గౌరవం ఉందన్నారు. ఏదో ఒక రోజు వస్తుందని అప్పుడు తాడిపత్రి కి వెళ్లకుండా తనను

# బీచ్ లో తెలుగమ్మాయి వేరే లెవెల్ గ్లామర్ షో!



అప్పటి నుంచి వరుస ఆఫర్లు అందుకుని బిజీ బిజీగా గడుపుతోందనే చెప్పాలి. తెలుగమ్మాయి జ్ఞానేశ్వరి కండ్రేగుల గురించి అందరికీ తెలిసిందే. షార్ట్ ఫిల్మ్స్ చేసుకుంటూ తన కెరీర్ ను స్టార్ట్ చేసిన ఆమె.. యాంకర్ ప్రదీప్ పెళ్లి చూపులు షోతో లైమ్ లైట్ లోకి వచ్చింది అమ్మడు. సెన్సేషనల్ బ్యూటీగా మారిపోయింది. అప్పటి నుంచి వరుస ఆఫర్లు అందుకుని బిజీ బిజీగా గడుపుతోందనే చెప్పాలి. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో సందడి చేస్తుంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఫుల్ యాక్టివ్ గా తన ఫాలోవర్స్ ను భారీ పెంచుకుంటోంది బ్యూటీ. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ విషయాతోపాటు గ్లామరస్ పిక్స్, వీడియోలను ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. కొంతకాలంగా అందాలను వేరే లెవెల్ లో అందాలు ఆరబోస్తోంది. జ్ఞానేశ్వరి స్కిన్ షోకు కుర్రాళ్లంతా మైండ్ బ్లాక్ అవ్వడం ఖాయం. ఆమె పిక్స్.. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గానే ఉంటాయి. దీంతో తన క్రేజ్ పెంచుకుంటూనే ట్రెండింగ్ లో ఉంటోంది అమ్మడు. తాజాగా అదిరిపోయే పిక్స్ ను షేర్ చేసింది జ్ఞానేశ్వరి కండ్రేగుల. ఫేమస్ టూరిస్ట్ స్పాట్ అయిన బీచ్ లో బోటు షికారు చేస్తూ కనిపించింది. గ్రీన్ కలర్ బికినీ వేసుకున్న అమ్మడు.. పోజ్ కేక పుట్టించేలా ఉంది. థైస్ అండ్ స్కిన్ షో అయితే మైండ్ బ్లాకే. ఎక్స్ప్రెషన్స్ కూడా ఓ రేంజ్ లో ఉన్నాయి. ప్రస్తుతం తెలుగమ్మాయి కొత్త పిక్స్ నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి. అందరినీ అట్రాక్ట్ చేస్తున్నాయి. నెటిజన్లు కూడా పిక్స్ సూపర్ అని కామెంట్లు పెడుతున్నారు. లైకులు కొడుతూ కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. థైస్ షో అదిరిపోయిందని చెబుతున్నారు. రోజు రోజుకు అమ్మడు గ్లామర్ గేట్లు ఎత్తేస్తున్నట్లు ఉందని చెబుతున్నారు. ఏదేమైనా నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని అంటున్నారు. రీ షేర్ చేస్తూ పిక్స్ ను ఇంకా వైరల్ చేస్తున్నారు.

# ప్రభాస్.. ప్రళయ కాల రుద్రుడు

ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. "ప్రళయ కాల రుద్రుడు! త్రికాల మార్గదర్శకుడు !! శివాజ్ఞ పరిపాలకుడు !!!" అనే క్యాప్షన్ పోస్టర్‌పై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కన్నప్ప సినిమా గురించి గత కొద్ది రోజులుగా మంచి హైప్ క్రియేట్ అవుతోంది. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్, అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. ఈ సినిమాలో టాలీవుడ్, బాలీవుడ్, మలయాళం, తమిళ ఇండస్ట్రీలకు చెందిన అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రాచీన భారతీయ కన్నప్ప కథాంశం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ కూడా సినీ ప్రేమికుల్లో భారీ ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ఇతర పోస్టర్స్ ప్రేక్షకులను ఆకట్టుకోగా, తాజాగా మరో కీలక అప్డేట్ వచ్చింది. ఈ సినిమా భారీ తారాగణంతో రూపొందుతోంది. మంచు విష్ణు టైటిల్ రోల్ లో కనిపించనుండగా, బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, మలయాళ మెగాస్టార్ మోహన్ లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్, మధు, అర్పిత రాంకా, సంపత్ రాజ్, దేవరాజ్, బ్రహ్మానందం, సప్తగిరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మాతగా వ్యవహరిస్తుండగా, ముకేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్ మరియు టెక్నికల్ స్టాండర్డ్స్ ని అమలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అప్డేట్ వచ్చింది. రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమాలో రుద్ర అవతారంలో కనిపించనున్నాడు. ఈరోజు విడుదలైన కొత్త పోస్టర్‌లో ప్రభాస్ అత్యంత పవర్‌ఫుల్ లుక్‌లో దర్శనమిచ్చాడు త్రిశూలం చేతబట్టి, గంభీరమైన శివతాండవం భంగిమలో కనిపిస్తున్న ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. "ప్రళయ కాల రుద్రుడు! త్రికాల మార్గదర్శకుడు !! శివాజ్ఞ పరిపాలకుడు !!!" అనే క్యాప్షన్ పోస్టర్‌పై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభాస్ ఈ సినిమాలో నందీశ్వరుడి పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన లుక్ చూసిన వెంటనే ఆడియెన్స్‌లో భారీ హైప్ క్రియేట్ అయింది. గతంలో టాలీవుడ్‌లో ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు చాలా తక్కువగా తెరకెక్కాయి. అయితే కన్నప్ప సినిమాలో ప్రభాస్ లుక్ చూసిన తర్వాత ఈ సినిమా మంచి హైప్ కలిగి




ఉండేలా ఉంది. టీజర్, ఇతర అప్‌డేట్స్ తోనే సినిమాపై అంచనాలు పెరిగిన నేపథ్యంలో, ఈ రుద్ర లుక్ పోస్టర్ మరోసారి సినిమాకు పబ్లిసిటీని పెంచింది. కన్నప్ప సినిమా ఏప్రిల్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రాచీన భారతీయ సంస్కృతిని, భక్తి, యుద్ధ శౌర్యాన్ని కలిపి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్‌ను ప్రతీ సోమవారం విడుదల చేస్తూ వస్తున్నారు. కన్నప్ప కథలో ఉన్న మైథలాజికల్ ఎలిమెంట్స్, ప్రభాస్ వంటి స్టార్ హీరోల పాత్రలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉన్నాయి. ప్రస్తుతం బెంగుళూరు, చెన్నైలో షూటింగ్ కార్యక్రమాలు చివరి దశకు చేరుకోగా, త్వరలో సినిమా మిగతా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుకానున్నాయి. ఈ ప్రాజెక్ట్ తెలుగు ఇండస్ట్రీలో అత్యంత హైప్ క్రియేట్ చేస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలుస్తోంది.


## అవకాశాల కోసం రెండేళ్ల పాటూ ఆఫీసుల చుట్టూ తిరిగా: నిధి అగర్వాల్

ఈ రెండు సినిమాల్లోనూ హీరోయిన్ గా నటించే అవకాశం అందుకుంది లక్కీ గర్ల్ నిధి అగర్వాల్. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ చేస్తున్న హర్రర్ కామెడీ ది రాజా సాబ్. ఈ రెండు సినిమాల్లోనూ హీరోయిన్ గా నటించే అవకాశం అందుకుంది లక్కీ గర్ల్ నిధి అగర్వాల్. ఈ రెండు సినిమాలూ పాన్ ఇండియా లెవెల్ లో తెరకెక్కుతున్నవే. అయితే నిధి అంత ఈజీగా హీరోయిన్ అయిపోలేదట. చిన్నప్పటి నుంచి తనకు సినిమాలంటే ఇష్టముండటంతో అప్పటినుంచే సినిమాలు ఎక్కువగా చూసేదట. దీపికా పదుకొణెను చూసి తాను కూడా సినిమాల్లో నటించాలనుకుందట నిధి. అయితే ఆ విషయాన్ని ఇంట్లో చెప్తే ముందు చదువుకో, తర్వాత సినిమాల గురించి ఆలోచించొచ్చాన్నారట. చదువు అయిపోయాక నిధిని తన తండ్రి బిజినెస్ లో భాగం చేయాలనుకున్నాడట. కానీ తనకు హీరోయిన్ అవాలని ఉండటంతో ఆ దిశగా తన తండ్రి ఆమెను ప్రోత్సహించినట్టు నిధి తెలిపింది. చదువయ్యాక ముంబై వెళ్లి సినీ అవకాశాల కోసం ట్రై చేసిన నిధి, ఫోటోలు పట్టుకుని ఎన్నో ఆఫీసుల చుట్టూ తిరిగినట్టు వెల్లడించింది. ఛాన్సులు ఇవ్వకపోయినా కొంతమంది పదేపదే తనను తిప్పించుకున్నారని నిధి ఈ సందర్భంగా చెప్పింది.



# నివాస్ న్యూస్ సినిమా

## లేడీ డాన్ గా సీనియర్ బ్యూటీ!



నటిగా తానో బ్రాండ్ అని బాలీవుడ్ లో ఎప్పుడో ముద్ర వేసింది. హాలీవుడ్ లో సైతం అమ్మడు సత్తా చాటింది బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషీ ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న సంగతి తెలిసిందే. ఎలాంటి పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేయగల నటి. యాక్షన్ , థ్రిల్లర్, ఎమోషనల్ డ్రామా ఇలా రకరకాల బ్యాక్ డ్రాప్ లో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించింది. నటనతో విమర్శకుల ప్రశంసలందుకుంది. నటిగా తానో బ్రాండ్ అని బాలీవుడ్ లో ఎప్పుడో ముద్ర వేసింది. హాలీవుడ్ లో సైతం అమ్మడు సత్తా చాటింది. చిన్న రోల్ అయినా? డెబ్యూతోనే ప్రశంసలందుకుంది. తాజాగా హ్యూమా ఖురేష్ మరో ప్రయోగానికి రెడీ అయింది. 'ఢిల్లీ క్రైమ్' సిరీస్ తో విలనీగా ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతోంది. 'ఢిల్లీ క్రైమ్' సిరీస్ మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడా సిరీస్ నుంచి థర్డ్ పార్ట్ మొదలవుతుంది. దీనిలో భాగంగా హ్యూమా ఖురేషీని విలన్ పాత్రలో నటించే అవకాశం వచ్చింది. రిచీ మెహతా విలన్ పాత్రకు హ్యూమా అంగీకరిస్తుందా? లేదా? అన్న సందేహంతోనే వెళ్లింది. కానీ పాత్ర విన్న వెంటనే హ్యూమా ఒప్పుకున్న విషయం వెలుగులోకి వచ్చింది.